
# పైరవీలు

జి. చౌదరి

ఎండవేడి యెక్కువకాకముందే టూర్‌కి బయలుదేరి వెళ్ళాలని త్వరగా ఉదయం టిఫిన్ తింటున్నాను.

"గిర్దావర్ సాబున్నారా?" అంటూ బయట యెవరో అడుగుతున్నారు.




"ఉన్నరయ్యా. నాస్తా జేస్తున్రు. ఇజిలాస్‌ల కూసోండి." అంటూ ఇజిలాస్ అనబడే ఆఫీసు గదిలోకి దారి చూపినట్లుంది సుంకరి మల్లన్న.

తెల్లవారిందో లేదో అప్పుడే పైరవీలు మొదలు. ఈ పైరవీకార్లు నన్ను ఒక్క క్షణంకూడా తీరిగ్గా వుండనివ్వరు. దాదాపు ఆరునెలలనుండీ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నాను. "గిర్దావర్ సాబ్" అంటూ ఈ పైరవీకార్లు, పటేల్ పట్వారీలు ఉపగ్రహాల్లా తిరుగుతుంటారు నా చుట్టూ.

టిఫిన్ ముగించి, చేతులు తుడుచుకుంటూ ముందు గదిలోకి అడుగుపెట్టాను. కుర్చీలో కూర్చున్నతడు ఒక్క ఉదుటున లేచి "నమస్తే గిర్దావర్ సాబ్" అన్నాడు.

ఎవరో కొత్త మొఖం. ఖద్దరులాల్చీ ధోతి ధరించి చేతిలో పేపరు పట్టుకుని వున్నాడు. "ఆ. నమస్తే. ఏం పని?" అన్నాను కూర్చుంటూ. అతన్ని కూడా కూర్చోమన్నట్లుగా సౌంజ్ఞ చేశాను.

"నాదో సియాసీ సర్టిఫికట్ వున్నదయ్యా. దొండపల్లి షార్ల బంచరాయి భూమికోసానికి దరఖాస్తు పెట్టిన. దాని సంగతి తమతో చెప్పుకుందామని వచ్చిన్నయ్యా" అన్నాడు ప్రాధేయపూర్వకంగా.

"మీ పేరు?"

"యాదగిరి అంటరయ్యా."

"మీ పేర సియాసీ దరఖాస్తు ఏమీ లేదే: ఆ షార్లో ఎవరో నారాయణరావు పేర వుంది" అన్నాను అతనిపేర దరఖాస్తు నా దగ్గర లేదన్నట్లుగా.

"నారాయణరావు పేర వున్నది నాదేనయ్యా. ఆ సర్టిఫికట్ నేనే కొన్ననయ్యా" అన్నాడు ధీమాగా.

ఆ మాటలతో నాకు పరిస్థితి అర్థమయింది. పూర్వం జైలుకెళ్ళిన దేశభక్తులకు రాజకీయ బాధితులనే పేర భూములు యివ్వమంటూ ప్రభుత్వంవారు ఆజ్ఞలిచ్చారు. జైలు కెళ్ళినట్టు దాఖలాచూపిన వారికి ప్రభుత్వంవారు రాజకీయ బాధితులనే సర్టిఫికెట్ యిస్తారు. అదే తెలంగాణా పరిభాషలో సియాసీ సర్టిఫికెట్. పలుకుబడివున్న రాజకీయ బాధితులు ఈ సర్టిఫికెట్ల సాయంతో తమకు కావలసినచోట చాలా ఖరీదైన భూములు సంపాదించుకున్నారు. మధ్యరకంవారు అక్కడక్కడా

సెలవుల్లో మీ సరదాకై:



# రసాయన వినోదం

## నిప్పు లేకుండా పొగ!!

"కాలేజీకి వెళ్ళకుండా ఈమధ్య అదే పనిగా ఊరిమీదబడి తిరుగుతున్నా వుటగ్రా!" సురేష్‌ను వాళ్ళ నాన్న నిలదీశాడు.

"నోర్మయ్యరా? నాక్కథలు విన్పించద్దు! అయినా, నిప్పులేకుండా పొగెట్లా వస్తుందిరా!" మళ్ళీ వాళ్ళ నాన్న గధమాయించాడు.

ఈ సామెత మాటెలా వున్నా నిప్పు లేకుండా పొగ రావడం మాత్రం సాధ్యమే. ఏమిటీ! నమ్మకం కలగడం లేదా! మీరు నమ్మినా..నమ్మకపోయినా ఇది సాధ్యమే!

రెండు వాచ్ గ్లాస్‌లు (గాజు మూతలు) తీసికోండి. ఒకదాంట్లో కొద్దిగా గాఢ



హైడ్రోక్లోరికామ్లం, రెండో దాంట్లో కొద్దిగా అమ్మోనియం ద్రావణం తీసికోండి. ఇప్పుడు ఈ రెంటినీ ఒక్కసారి దగ్గరకు చేర్చండి. ఆశ్చర్యం! ........వెంటనే దట్టంగా పొగలు వచ్చేస్తాయి! ఈ రెంటినీ మళ్ళీ దూరం చేయగానే పొగలు ఆగిపోతాయి! ఇలా ఎన్నిసార్లు కావాలంటే అన్నిసార్లు పొగలు తెప్పించవచ్చు!

మరి ఇలా ఈ రెండు ద్రావణాల్నీ దగ్గరకు చేర్చగానే పొగలెలా వస్తున్నాయో తెలుసా! అమ్మోనియా, హైడ్రోక్లోరికామ్లాలూ రెండూ దగ్గరకు రాగానే ఆ రెండు చాలా తేలిగ్గా సంయోగం చెంది, వెంటనే అమ్మోనియం క్లోరైడ్ వాయువులు దట్టమైన పొగలుగా మనకు కనిపిస్తాయి! అంటే దీన్నిబట్టి తెలిసేది ఏమిటంటే పొగలు రావడానికి నిప్పే ఉండక్కర్లేదు! ఇటువంటి తమాషాలు ఎన్నో రసాయనాల సాయంతో చేసికొని చూసి ఆనందించవచ్చు! అమ్మోనియాను గుర్తించడం ఎంతో సులభం! హైడ్రోక్లోరికామ్లంను అమ్మోనియా ద్రావణం దగ్గరకు తీసికొనిరాగానే దట్టమైన పొగలు వస్తే అది అమోనియా ద్రావణమని మనకు తెలిసిపోతుంది!

చూశారామరి! నిప్పు లేకుండా పొగ ఎలా వచ్చేసిందో!

—ఆర్. బి. యస్. ప్రసాద్.

బంజరు భూములు సంపాదించుకున్నారు. కొందరు నోరులేని రాజకీయ బాధితులకు సర్టిఫికెట్లు దొరికినా, రూల్సు ప్రకారం ఎక్కడా బంజరు భూములే కాదు చవిటి పర్రలు కూడా దొరకలేదు. అటువంటి వారు తమ సర్టిఫికెట్లను "చచ్చినోడి పెళ్ళికి వచ్చినంతే కట్నం" అనుకుని "అయినకాడికి" అమ్ముకున్నారు పైరవీకార్లకు. ఈ వచ్చిన యాదగిరి అటువంటి పైరవీకార్లలో ఒకడన్నమాట.

"ఒకటిగాదు రెండుగాదు ఆరు సర్టిఫికట్లు కొన్ననయ్యా. ఈ ఒక్కటి మంజూరు సేయించిర్రంటే మిగిల్నయి కూడా మీ యిలాకలనే దరఖాస్తు పెడతానయ్యా" అంటూ నాకు భరోసా యిస్తున్నాడు.

"ప్రతి సర్టిఫికెట్‌కు కొంత దక్షిణ మీకు సమర్పించుకుంటాను." అనే ధోరణి అతని మాటల్లో కనిపిస్తూనే వుంది.

ఈ పైరవీకార్లు "తివిరి యిసుమున తైలంబు" తియ్యగలవారు. దేశభక్తులకు భూము లివ్వటానికి అడ్డుపడే రూల్సు ఈ పైరవీకార్లకు అడ్డు పడలేవు.

తెరలు తెరలుగా వస్తున్న ఆలోచనల నుంచి తేరుకునే లోగానే "మీరేమీ ఆలోచించ నక్కర్లేదయ్యా. మీ కష్టం వుంచుకోనయ్యా. పద్ధతెంబడి అందరూ యిచ్చే దానికన్న పదెక్కువే ముట్టజెప్తనయ్యా" అంటూ దక్షిణపు మాటలు మొదలెట్టాడు.

"యాదగిరిగారూ, అటువంటివి నా దగ్గర మాట్లాడకండి. ఇన్‌స్పెక్షన్ చేసి రూల్సు ప్రకారం రిపోర్టు రాసి పంపుతాను. మీరు వెళ్ళండి" అన్నాను కొంచెం కటువుగా.

"దొరగారం అయితాన్రు. దయుంచండయ్యా. మీ పేరు జిందగీ అంత సెప్పుకుంట. ఎతరాజ్ లేకుంట రిపోటియ్యండి. మిసలు కాయితాలు మీ సేతినుంచి తాశీలుకు పంపుండి సాలు. ఆడనుండి దువ్వాంల జిల్లాల జల్దీ అంటే జల్దీమీద పనిసేసుకొస్త" అంటూ తన సత్తా తెలియజేశాడు యాదగిరి.

పైరవీకార్ల ధోరణే అంత. "అందితే జుట్టు—లేకపోతే కాళ్ళు" అనేది వారి పద్ధతి. వాళ్ళతో మర్యాదగా మాట్లాడుతూనే దూరంగా వుంచాలి.

"ఈ రోజే గ్రామంలో ఈ విషయం ప్రకటించవలసిందిగా నోటీసులు పంపుతున్నాను. చప్రాసీ వస్తాడు. మీరు వెళ్ళండి" అంటూ యాదగిరికి వీడ్కోలు చెప్పాను.

నోటీసు గడువు పూర్తయాక ఒకనాడు దొండపల్లి ఊరెళ్ళాను. ఫలానా సర్వే నెంబరుగల భూమి రాజకీయ బాధితునికి పట్టా యివ్వటానికి ఆక్షేపణలున్నవారు తెలియజేయవచ్చునంటూ ముందుగానే ప్రకటించినందున, నేను ఆ ఊరి ఆ వూరి గ్రామ చావడికి చేరేసరికి వూరు వూరంతా నాకోసం యెదురు చూస్తున్నట్లుగా కొన్ని నిమిషాల్లోనే జనమంతా ప్రోగయ్యారు. మొదట పట్వారీ రికార్డులు పరిశీలించాను. రూలు ప్రకారం సాగుఅయ్యే ప్రతి నూరు ఎకరాలకు అయిదు ఎకరాల బంచరాయిని పశువుల మేతకు కేటాయించగా మిగిలిన దాంట్లోనే యెవ్వరికైనా పట్టా యివ్వవచ్చు. రికార్డుల లెక్కప్రకారం రాజకీయ బాధితునికి పట్టా యివ్వటానికి సరిపడ భూమి యెక్కువ వుంది. సరే స్పాట్ కెళ్ళి భూమి చూడాలి. బయలుదేరాను. పటేల్ పట్వారీలేకాక జనమంతా నా వెనకాలే కదిలారు.. 'ఇదేదో గొడవ వ్యవహారమే' అనుకున్నాదో మనసులో. గ్రామకంఠాన్ని ఆనుకునే యాదగిరి కోరుకున్న సర్వే నెంబరు వుంది. దీనిని ఆనుకునే ఒక వాగు వుంది.

నేను గ్రామపటం చూపమంటూ పట్వారీని అడుగుతుండగానే కొందరు ప్రజలు నా చుట్టూ చేరారు.

అరబ్ దేశాలలో ఉద్యోగం

ఇరాన్, ఇరాక్, కువైట్, లిబియా, అబుదబి, దుబాయ్ మరియు సౌదీ అరేబియాలలో ఉద్యోగం పొందుటకు ఆశక్తి కలవారు పూర్తి సమాచారం కోసం వ్రాయండి.

FOREIGN SERVICE GUIDES
(99 MallkPur Model Town D)
DELHI-110 009 (D-1)

## మిమిక్రీ మిత్రులు



### కన్నెగంటి బ్రహ్మానందం

వీరు అత్తిలి కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. విద్యార్థి దశనుంచి వీరికి మిమిక్రీ కళలో మంచి అభిరుచి, ఆసక్తి వుంది. వీరు సుమారు 300 ప్రోగ్రాముల వరకు యిచ్చారు. ప్రఖ్యాత సినీ దర్శకుల, సినీనటుల సమక్షంలో వీరు అనేక ప్రదర్శనలిచ్చి వారి ప్రశంసల నందుకున్నారు. వీరు హైద్రాబాద్ రవీంద్ర భారతిలో ప్రోగ్రాం యిచ్చి ప్రఖ్యాతరంగస్థల నటులు భానుప్రకాష్‌గారి ప్రశంసల నందుకున్నారు. బొంబాయి తెలుగు సంఘంవారు నిర్వహించిన కార్యక్రమాలలో పాల్గొన్నారు. 1970 లో ఆంధ్ర యూనివర్శిటీలో ఉత్తమ మోనో యాక్టర్‌గా బహుమతి పొందారు. వీరు సినీనటులని గ్రామ పంచాయతీ ప్రెసిడెంటు, త్రాగుబోతు, తెలుగు మాస్టారు, నత్తి అబ్బాయి, మొద్దబ్బాయి మొదలైన అనుకరణలను శ్రీ మాడాగారి ఒరవడిలో ప్రదర్శనలు యిస్తూవున్నారు. వీరు మిమిక్రీ మోనో యాక్టింగ్‌లో మంచి కృషి చేస్తున్నారు.

*పరిచయకర్త :*

— నేరెళ్ళ లక్ష్మణరావు

"అయ్యా మాగోడు యింటారా?" అన్నాడొక ఆసామి.

"ఏమిటో చెప్పండి" అన్నాను.

"మా వూళ్లవున్న బంజరే పదెకరాలు. అదీ పట్టాకిస్తే మా గొడ్లేడ తిరుగుతాయయ్యా? ఉన్న బంచరాయంత వాగులనే కొట్టుకపోయిందయ్యా. మీరు యిసయం కనిపెట్టి వూరికి నాయం సేయండి" అన్నాడు దీనంగా. అదే అర్థం వచ్చేట్టుగా అందరూ తలాఒకమాట అంటున్నారు.

నాకంతా అయోమయంగా వుంది. పటేల్ పట్వారీ లవంక 'ఏమిటి' అన్నట్లు చూశాను.

పట్వారీ వెంటనే పటం తెరిచి చూపించాడు. బంచరాయి నెంబర్లన్నీ వాగు వెంబడే వున్నాయి పటంలో. వాగు మాత్రం పటంలోకన్న రెట్టింపు వెడల్పుగా కన్పిస్తున్నది.

"ఈ బంచరాయి నెంబర్లు గల భూమి ఎక్కడ?" అని అడిగాను.

వాగు పొంగినప్పుడల్లా ఒడ్లు కోసుకుంటూ పోయిందయ్యా. బంచరాయి భూములన్నీ వాగులకే పోయినవయ్యా" అన్నాడు పట్వారీ.

అసలు సంగతి తెలిసింది. రికార్డుల ప్రకారం భూమి ఎక్కువ వున్నది కానీ, చూడటానికి మాత్రం లేదు.

"లోకులు కాకులయ్యా. మీరు రాసెయ్యండి. అందరి సంగతి నేను సూసుకుంట" అంటున్నాడు యాదగిరి. అతని మాటలు ఖాతరు చెయ్యకుండా పంచనామా జరిపించాను.


"ఊరి పశువు లెక్కువా? పైరవీకారు పట్టా ఎక్కువా?" అనే ప్రశ్నలకు జవాబుగా నా రిపోర్టు తయారుచేశాను.

"రికార్డుల ప్రకారం భూమి యెక్కువ వున్నా, బంజరు భూములన్నీ వాగులో కలిసిపోయినందున గ్రామ పశువులకు తిరిగే స్థలం వుండదు కాబట్టి వున్న బంచరాయికి పట్టా యివ్వ రాదంటూ" రిపోర్టు వ్రాసి తహసీల్దారుకు పంపాను.

"మీకు నామీద దయ లేదయ్యా" అంటూ యాదగిరి గొణిగాడు.

ఒకనాడు తహసీల్దారు జీపుమీద హుటాహుటిన దొండపల్లి వెళ్ళి పట్వారీని వెంటబెట్టుకొని బంజరు భూమి చూసి వచ్చాడు. గ్రామప్రజలు చావడివద్ద పోగయేలోగానే తహసీల్దారు జీపుపై తుర్రుమన్నాడు. మరునాడు నన్ను తహసీలు ఆఫీసుకు వచ్చి కలవవలసిందిగా జవానుతో ఆదేశం పంపించారు.

మరునాడు తహసీలు ఆఫీసులో



*తొలికూతనాదే !*

ఫొటో : కె. కొండలరావు, విజయవాడ-2

"బంజరుభూమి కనిపిస్తుందా? లేదా? అనేది నీ కనవసరం. రికార్డుల ప్రకారం యెక్కువ వుందా? లేదా? అనేది అసలు పాయింటు. పశువులు తిరగటానికి ఈ బంజరే కావాలా? వాగుల్లో తిరగలేవా?" అంటూ ప్రశ్నించాడు తహసీల్దారు.

"వర్షాకాలంలో భూములన్నీ యేదో ఒక పంటతో వుంటాయి. వాగు ప్రవహిస్తూ వుంటుంది. ఊరి పశువులు ఈ బంజరు భూమిలోతప్ప యెక్కడా నిలవటానికి వీలుండదండి" అని జవాబిచ్చాను.

"ఇట్స్ ఆల్ ట్రాష్. మనుషులు చస్తుంటే పశువు లెవడికి కావాలోయ్. గ్రీన్ రివల్యూషన్ రోజులివి. "గ్రో మోర్ ఫుడ్" అనేది ప్రభుత్వ స్లోగన్. బంజరు భూములకు పట్టాలిచ్చి పంటలెక్కువ పండించాలి. నిన్ననే మినిష్టరుగారు ఫోన్ చేశారు ఈ కేసు వెంటనే రికమండ్ చేయమంటూ. నువ్వు ముందుగా యిచ్చిన రిపోర్టు తిరగవ్రాసి పట్టా యివ్వవచ్చునంటూ రికమెండ్ చెయ్యి. దానిపై నేను "యస్" అంటాను," అంటూ ఫైల్ అందించారు. "ప్రొబేషన్ పిరియడ్‌లో వున్నావు. తెలివిగా మసలుకో" అనే ఆయన మాటలు ముల్లుగర్రపోటులా అనిపించాయి నాకు. చివరికి నేను రాజకీయ బాధితుడినయ్యాను. పైరవీ పిశాచపు కబంధహస్తాలు బంధించి వేశాయి నన్ను.

